టిపిడి కోర్సు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గాలివీడు

సాల్ట్ యాక్టివిటీస్ టీచ్ టూల్ అబ్జర్వేషన్స్ టిపిడి కోర్సును పూర్తి చేయాలని ఎంఇఒ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈక్విటీ ఇండికేటర్స్ పోస్టర్స్, టీచర్ ట్రైనింగ్ వీడియోస్ ఆన్ సిబిఎ లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం టీచ్ టూల్ అబ్జర్వేషన్స్ టీచ్ టుల్ అబ్జర్వేషన్స్ సంబంధించి ఇంకా చాలామంది హెచ్ఎంలు సిఆర్ఎంటిలు ప్రారంభించలేదని పేర్కొన్నారు. లో పెర్ఫార్మెన్స్ ఉన్నటువంటి మండలాల లిస్టు ప్రతి వారమూ సమగ్ర శిక్ష కార్యాలయానికి అందజేయాలని చెప్పారు. వీటిపై ప్రతి వారమూ ఎస్పిడిచే సమీక్ష ఉంటుందని తెలిపారు. లో పర్ఫామెన్స్ మండలాల ఎంఇఒలు వారి వివరణను ఇచ్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బాలికల ఉన్నత పాటశాల ప్రధాన ఉపాధ్యాయులు దుర్గేశ్వర్‌రాజు, గండ్లపల్లి హైస్కూల్ హెచ్ఎం వెంకటరమణరెడ్డి, ఉపాధ్యాయులు ఉపేంద్ర, జయన్న, సునీత, చలపతి, రెడ్డయ్య రమణయ్య పాల్గొన్నారు.

'పది' పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

మార్చిలో నిర్వహించబోయే పదవ తరగతి పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, కాపీయింగ్ జరిగితే చర్యలు తప్పవని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో విద్య, వైద్య, విద్యుత్, పోలీస్, ట్రెజరీ తదితర శాఖల అధికారులతో మార్చి 18 నుంచి 30 వరకు జరగబోయే పదవ తరగతి పరీక్షలపై సమన్వయ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు విద్యార్థి జీవితంలో చాలా కీలక పాత్ర పోషిస్తాయని, వీటిని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముందుగా జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి, పదవ తరగతి పరీక్షలపై వివిధ అంశాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. జిల్లాలో 129 కేంద్రాలలో 25 వేల 522 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారన్నారు. వీరిలో 3056 మంది ఇంతకు మునుపు ఫెయిల్ అయ్యి ఇప్పుడు రాయబోతున్నారన్నారు. 13003 మంది అబ్బాయిలు, 12,519 మంది అమ్మాయిలు పరీక్షకు హాజరు అవ్వబోతున్నారన్నారు. ఇదే తేదీలలో మధ్యాహ్నం రెండున్నర నుంచి ఐదున్నర వరకు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ కింద పదవ తరగతి, ఇంటర్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓపెన్ స్కూల్ పరీక్షలకు 3051 మంది విద్యార్థులు హాజరవబోతున్నారన్నారు. వీరిలో 982 మంది పదవ తరగతికి 2069 మంది ఇంటర్ పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నాపత్రాలను పరీక్ష కేంద్రాలకు చేరవేయడంలో, విద్యార్థులు రాసిన ఆన్సర్ పత్రాలను స్ట్రాంగ్ రూములకు చేరవేయడంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన పోలీసు శాఖ వారు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష నిర్వహణలో ఎటువంటి చిన్న తప్పును సహించనని, కాపీయింగ్ జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్ష సమయంలో వీలైనన్ని ఎక్కువ బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో 104, 108 వాహనాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. పరీక్షలు వేసవికాలంలో నిర్వహిస్తున్నందున వడదెబ్బ తగలకుండా విద్యార్థులకు ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో 10వ తరగతి పరీక్షలు ఒక చిన్న భాగవం మాత్రమేనని, అదే జీవితం కాదని పరీక్షలను ప్రశాంతంగా రాయాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణుల ద్వారా కౌన్సెలింగ్ ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శివ ప్రకాష్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్ బాబు, రాయచోటి డిఎస్‌పి మహబూబ్ బాషా, ఎపి ఎస్‌పిడిసిఎల్ చంద్రశేఖర్ రెడ్డి, డిఎంఅండ్‌హెచ్ఒ కొండయ్య, ఆర్‌డిఒ దినేష్ చంద్ర, డిటిఒ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

'ఫొటోగ్రాఫర్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి'

మదనపల్లె : నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు, అఖిలపక్ష నాయకులు

ప్రజాశక్తి-పీలేరు

ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ కృష్ణపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు, ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. రాప్తాడులో జరిగిన వైసిపి సిద్ధం సభలో విధినిర్వాహణలో ఉన్న ఫొటోగ్రాఫర్‌పై వైసిపి మూకలదాడులను ఖండిస్తూ సోమవారం పీలేరు నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి మహాత్ముడి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం దాడి ఘటనను నిరసిస్తూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా తహశీల్దారు, సిఐ కార్యాలయాల ముందు ధర్నా చేసి తహశీల్దారు మహబూబ్ బాష, సిఐ మోహన్‌రెడ్డిలకు వినతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు మల్లెల జాకీర్ హుస్సేన్ జలకనూరి చంద్రశేఖర్ రాజు, ఖాదర్‌బాష షేక్, పఠాన్ జాకీర్ హుస్సేన్, హరీష్, సుబ్రమణ్యం, అల్తాఫ్, నాగరాజ, రవి కిషోర్, లోకనాథం, ప్రభాకర్ రెడ్డి, తులసి, గండికోట వెంకటేష్, జానం గంగిరెడ్డి, గోపి, రవి నాయుడు, భరత్ స్వామితెలిపారు. **రాజంపేట అర్బన్ :** ఫొటో జర్నలిస్టుపై దాడి వైసిపి నిరంకుశ పాలనకు అద్దం పడుతుందని జనసేన పార్టీ ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ అన్నారు. జర్నలిస్టులు ప్రజాస్వామ్య వ్యవస్థలో మూలస్తంభం లాంటి వారిని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కత్తి సుబ్బరాయుడు, జనసేన నాయకులు భాస్కర పంతులు, శ్రీనివాసులు, గోపి, చౌడయ్య, వీరయ్య ఆచారి, కిషోర్, చంగల్ రాయుడు, జనసేన వీర మహిళలు శిరీష, మాధవి పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** ఫొటోగ్రాఫర్ కృష్ణపై దాడికి నిరసనగా జర్నలిస్టులు, అఖిలపక్ష నాయకులు నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు, టిడిపి, జనసేన, కాంగ్రెస్, సిపిఐ, బాస్, ఎమ్మార్పీఎస్, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** ఫొటో గ్రాఫర్ కృష్ణపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులతో పాటు సిపిఎం, సిపిఐ, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నిరసన అనంతరం ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి నిరసన తెలియజేసి తహశీల్దార్ అమరేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు సుగావాసి రాజశేఖర్, వంకర సుబ్రహ్మణ్యం, ఇర్ఫాన్, సునీల్, ఆంజనేయరాజు, బాలాజీ, పంద్రా ప్రసాద్, రమేష్, నాగేంద్ర, నరసింహ ప్రసాద్, కిరణ్ కుమార్, వెంకటేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, సిపిఎం నాయకులు యానాదయ్య, సిపిఐ నాయకులు చెన్నయ్య, టిడిపి నాయకులు రమేష్, వెంకటేష్, బిజెపి నాయకులు శ్రీనివాసులు, సుబ్బారావు, జనసేన నాయకులు మహేష్ పాల్గొన్నారు. **నందలూరు:** ఫొటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం హేయమైన చర్య అని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ ఖండించారు. **పుల్లంపేట :** ఫొటోగ్రాఫర్ కృష్ణపై దాడి చేయడం సమర్థనీయం కాదని దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కేసు నమోదు చేసి హత్యాయత్నం కేసు నమోదు చేయాలని జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు గోసాలదేవి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ శాంతయ్య, కోడూరు, పుల్లంపేట మండల అధ్యక్షులు సయ్యద్ అహ్మద్, సిగమాల రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నన్నం శివకృష్ణ పాల్గొన్నారు. **మదనపల్లి :** ఫొటోగ్రాఫర్ కృష్ణపై దాడిని ఖండిస్తూ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మదనపల్లి ప్రెస్‌క్లబ్, సిపిఎం, సిపిఐ, జనసేన, టిడిపి, బిఎస్‌పి, బాస్, బహుజన సేనలతోపాటు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పాత్రికేయులకు మద్దతుగా ధర్నా నిర్వహించారు. అనంతరం ఎఒకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఐ కార్యవర్గ సభ్యులు కృష్ణప్ప, సాంబశివ, మాజీ ఎమ్మెల్యే దొమలపాటి రమేష్, భవాని ప్రసాద్, ఎస్.ఎ.మస్తాన్, జనసేన రాయలసీమ కోకన్వీనర్ కంగారు రాందాస్ చౌదరి, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు, బహుజన సేన నాయకులు శ్రీ చందు మాల మహానాడు నాయకులు యమల సుదర్శనం, గుండాల మనోహర్, మదనపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రమేష్ చంద్ర, విలేకరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో అంతర్గత పోరు!

- అబ్బాయికి బాబాయ్ స్ట్రోక్
- పొత్తు పేరుతో త్యాగంపై డైలమా?
- గెలుపు అవకాశాలు గల్లంతు
- టిడిపి కేడర్‌లో అయోమయం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జమ్మలమడుగు టిడిపిలో అంతర్గత సంక్షోభం నెలకొంది. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా నిలవనున్న భూపేష్‌రెడ్డిని ఆదరించాలని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు గత జిల్లా పర్యటన సందర్భంగా విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. చంద్రబాబు ఇచ్చిన ప్రేరణతో భూపేష్‌రెడ్డి తనదైన శైలిలో నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి ప్రజల మద్దతు సంపాదించుకునే ప్రయత్నాల్ని వేగవంతం చేశారు. ఒకవైపు పాదయాత్ర, మరోవైపు టిడిపిలోనికి వైసిపి నాయకులను, కార్యకర్తలను, మద్దతుదారులను, తటస్తులను విశేషంగా ఆకర్షించే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఫలితంగా 15 రోజుల కిందట ముద్దనూరులో టిడిపిలోకి చేరికల సందర్భంగానే టిడిపి, వైసిపి కార్యకర్తలు, నాయకుల మధ్య హోరాహోరీ పోరాటం నడిచిన సంగతి తెలిసిందే. నియోజకవర్గ పరిధిలోని జమ్మలమడుగు, ముద్దనూరు, కొండాపురం, మైలవరం మండలాల మీదుగా సాగిన పాదయాత్ర సందర్భంగా ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని గెలిపిస్తే గండికోట నిర్వాసితుల సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటానని, ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి కృషి చేస్తానని, సిమెంటు పరిశ్రమల ఏర్పాటుకు చొరవ చూపుతానని, ఫలితంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను మెరుగు పరుస్తాననే హామీలను ఇస్తూ యువతను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. తనదైన విజన్‌తో స్పష్టమైన వైఖరితో ముందుకెళ్తున్న నేపథ్యంలో కేడర్‌లో ఉత్సాహం నెలకొంది. ఫలితంగా 2019 సార్వత్రి ఎన్నికల్లో వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ ఎం.వి.సుధీర్‌రెడ్డి సాధించిన 52 వేలకుపైగా భారీ మెజార్టీని అధిగమించి గెలుపు సాధిస్తామనే భరోసాతో కూడిన వాతావరణం కలిగించడంలో కృతకృత్యులయ్యారు. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో టిడిపి, బిజెపి, జనసేన పొత్తు ధర్మంలో భాగంగా బిజెపి తరుపున ఆయన బాబాయ్ మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయనే ఊహాగానాలు జోరందుకోవడం కేడర్‌లో నిరుత్సాహాన్ని కలిగిస్తోంది. టిడిపి అధిష్టానం సైతం బిజెపితో పొత్తు కోసం అర్రులు చాస్తున్న నేపథ్యంలో కేడర్‌లో డైలమా వాతావరణం నెలకొంది. రెండు నెలలుగా పకడ్బందీ ప్రణాళికలతో సాగుతున్న వ్యూహాత్మక రాజకీయానికి బ్రేకులు వేయడం విస్మయాన్ని కలిగిస్తోంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో నాలుగు పంచాయతీలు, రెండు ఎంపిటిసిలను బిజెపి దక్కించుకుంది. ఇటువంటి అసెంబ్లీ స్థానంలో బిజెపి తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా బాబాయ్ బరిలో నిలువనున్నట్లు సమాచారం. టిడిపి ఓటర్లు బిజెపి ఎన్నికల గుర్తు కమలం వైపు మళ్లించడం సాధ్యమయ్యే పనికాదనే వాదన వినిపిస్తోంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో 52 వేల ఓట్లకుపైగా భారీ మెజార్టీతో టిడిపి అభ్యర్థుల ఓటమి పాలైన నేపథ్యంలో మరోసారి పోటీ చేయడం ద్వారా ఎటువంటి ప్రయోజనమూ ఉండదనే వాదన వినిపిస్తోంది. పొత్తు ధర్మంలో భాగంగా జిల్లాలో టిడిపి గెలిచే అవకాశం కలిగిన జమ్మలమడుగు అసెంబ్లీ స్థానాన్ని త్యాగం చేయనుండడం పట్ల కేడర్‌లో ఆందోళన నెలకొంది. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీలైన జమ్మలమడుగులో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు నిరాకరించడం, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ నిధులిచ్చి వెనక్కు తీసుకోవడం, కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు నిరాకరించడం, రాయలసీమ డిక్లరేషన్ పేరుతో హడావుడి చేసిన సంగతి తెలిసిందే. కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో కొనసాగుతూ జిల్లాకు, రాయలసీమ, రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బిజెపికి అసెంబ్లీ టికెట్ త్యాగం చేయడం సరికాదనే వాదన వినిపిస్తోంది.

టోల్ ఫ్రీని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-రాయచోటి

ఎన్నికల ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేయబోయే టోల్ ఫ్రీ నంబరును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం సాధారణ ఎన్నికలు – 2024 కు సంబంధించి ఫిర్యాదుల కోసం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయబోయే టోల్ ఫ్రీ నెంబర్ 1950 కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో నిర్వహించబోయే సాధారణ ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ టోల్ ఫ్రీ నెంబరును ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి, ఎటువంటి ఫిర్యాదు నైనా ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు నమోదు చేయవచ్చు అన్నారు. కార్యక్రమంలో మదనపల్లె ఆర్‌డిఒ హరిప్రసాద్, మార్కెటింగ్ ఏడీ త్యాగరాజు, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ పాల్గొన్నారు.

నియామక పత్రం అందుకుంటున్న సూర్యచంద్ర

బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సూర్యచంద్ర

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

బిసి సంక్షేమ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పట్టుపోగుల సూర్య చంద్రను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్‌రావు రాయచోటిలో నియామక పత్రాన్ని అందజేశారు. రాయచోటిలోని ఎల్ఐసి కాలనీ విఆర్ పాఠశాల సమీపంలో సోమవారం బిసి సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శంకర్రావు పాల్గొని ప్రసంగిస్తూ బిసి యువకులు కోసం యువజన సంఘాన్ని ఏర్పాటు చేశామన్నారు. వసతి గృహాలలో బాధలు పడుతున్న విద్యార్థులకు బిసి యువజన సంఘం నాయకులు తోడుండాలని సూచించారు. అన్ని జిల్లాలలోనూ రాష్ట్ర కార్యవర్గం బిసి సంఘాలు ఏర్పాటు చేశామన్నారు. ఉత్సాహవంతుడైన సూర్యచంద్రను బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. సూర్యచంద్ర మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలు బిసి యువజన నాయకుల కోసం, విద్యార్థుల కోసం వినియోగించి వారి అభ్యున్నతికి పాటుపడతానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలు విద్యార్థులకు అధికారులతో మాట్లాడి సక్రమంగా అందేలా న్యాయం చేస్తానని పేర్కొన్నారు. తనపై విశ్వాసంతో ఈ బాధ్యతలు అప్పగించిన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు క్రాంతి కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహాచారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిసి నాయకులు పాల్గొన్నారు.

29 వరకు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఈనెల 19 నుంచి 29 వరకు కళా జాతా బృందాల ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య తెలిపారు. జిల్లాలో ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి వారి ఆధ్వర్యంలో కళాజాతర బృందాలతో వీధి నాటకాల ద్వారా ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని సోమవారం ఉదయం డిఎంహెచ్ఒ, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టిబి అధికారి ఆధ్వర్యంలో జెండా ఊపి కార్యక్రమాలు ప్రారంభించారు. కార్యక్రమాన్ని ప్రజలందరూ ఆదరించి హెచ్ఐవిపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ప్రోగ్రామ్ అధికారి వి.భాస్కర్, డిఎపిసియు సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, వైద్య శాఖ సిబ్బంది, పాజిటివ్ నెట్వర్క్ మహిళలు పాల్గొన్నారు.

కళాజాతాను ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్య

22న వీడ్కోలు సమావేశం

ప్రజాశక్తి-గాలివీడు

స్థానిక ఆర్ఆర్ జూనియర్, డిగ్రీ కళాశాల వీడ్కోలు సమావేశాన్ని గురువారం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9.15 గంటలకు ప్రారంభించి సాయంత్రం ఐదు గంటలకు వీడ్కోలు సమావేశాన్ని ముగియనున్నట్లు ఆయన పేర్కొన్నారు మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను పాల్గొన్నాలన్నారు.

నాణ్యతగా ప్రజా సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజా శక్తి రాయచోటి

జగనన్నకు చెబుతాం–స్పందన కార్యక్రమంలో అందిన ప్రజల సమస్యలు రీఓపెన్ కాకుండా నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు, మదనపల్లి ఆర్‌డిఒ హరిప్రసాద్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం అత్యంత కీలకమన్నారు. రీఓపెన్ కాకుండా అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం, అధికారులపై ప్రజలలో నమ్మకం పెరగాలంటే జగనన్నకు చెపుదాం అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో వేగవంతంగా పరిష్కరించాలన్నారు. డివిజన్ స్థాయిలో, మండలాలలో కూడా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని పటిష్టంగా ప్రాధాన్యతతో నిర్వహించాలని చెప్పారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపకుండా ఎప్పటికప్పుడూ అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

సమావేశంలో మాట్లాడుతున్న అధ్యాపకులు

'మిట్స్'లో ఆటో క్యాడ్‌పై అవగాహన

ప్రజాశక్తి-మదనపల్లి

మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా బి.టెక్ రెండవ, మూడవ సంవత్సరం మెకానికల్ ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులకు మెకానికల్ ఆటోకాడ్, కాటయ, ఉత్పత్తి రూపకల్పన, డ్రాఫ్టింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ రెండవ, మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పిసిబి డిజైన్, ఎంబెడెడ్ సిస్టమ్స్‌పై ఆరు రోజుల పాటు శిక్షణను ఏర్పాటు చేసినట్లు కలశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ట్రైనర్లుగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుంచి రాంబాబు, ఉమారావు, ప్రసన్నలక్ష్మి, మహీందర్ ట్రైనర్లుగా వచ్చారన్నారు. ప్రస్తుతం టెక్నాలజీలో జరుగుతున్న అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు ఈ ట్రైనింగ్‌ను ఇస్తు న్నట్లు, విద్యార్థులు సకాలంలో ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. పరిశ్రమలలో జరుగుతున్న దినదిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జి పెంపొందించేలా శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, కో–ఆర్డినేటర్ డాక్టర్ తురై రాజ్ పాల్గొన్నారు.

ఇరిగేషన్ సిఇగా మల్లికార్జునరెడ్డి

ప్రజాశక్తి-కడప ప్రతినిధి : ఎట్టకేలకు ఇరిగేషన్ చీఫ్ ఇంజినీరుగా ఎం.మల్లికార్జునరెడ్డి నియమి తులయ్యారు. సోమవారం ప్రభుత్వం ఆయనకు ప్రమోషన్ కల్పిస్తూ. జిఒను జారీ చేసింది. సూపరింటెండెంట్ ఇంజినీరుగా ప్రమోషన్ కల్పించిన అనంతరం ఎఫ్ఎసిగా సిఇ బాధ్యతలను అప్పగించారు. ఈ ఏడాది జనవరి నెలాఖరున సిఇ కె.హరినారాయణరెడ్డి ఉద్యోగ విరమణ చేసిన సంగతి తెలిసిందే. అదేరోజునే సిఇ ఖాళీని భర్తీ చేయాల్సి ఉంది. సాంకేతిక కారణాల పేరుతో సుమారు నెల రోజులుగా సిఇ నియామకాన్ని చేపట్టకపోవడం గమనఆర్హం. రాష్ట్రంలోని కడప ఇరిగేషన్ జోన్‌లో రూ.వేల కోట్లతో కూడిన అభివృద్ధి పనులు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇటువంటి వరిస్థితుల నేపథ్యంలో ఆలస్యంగానైనా సిఇ నియామకాన్ని చేపట్టడం ఆహ్వానించదగిన విషయమని చెప్పవచ్చు.

ఇకెవైసి కోసం జనం పాట్లు

ప్రజాశక్తి-గాలివీడు

హెచ్‌పి గ్యాస్ కౌంటర్ వద్ద నిరీక్షిస్తున్న ప్రజలు

మండల కేంద్రం గేటు వద్ద ఉన్న హెచ్‌పి గ్యాస్ కౌంటర్ వద్ద సోమవారం వినియో గదారులు ఇకెవైసి కోసం వచ్చి పడరాని పాట్లు పడ్డారు. గ్యాస్ కనెక్షన్ ఇచ్చే సందర్భంలోనే ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ ఖాతా తీసుకొని ఇస్తారు. ఇప్పుడు ఫింగర్ ద్వారా ఆన్‌లైన్ చేయాలని ప్రభుత్వం కొత్త నిబంధన పెట్టడంతో మండలంలోని వినియోగదారులందరూ గ్యాస్ కేంద్రం వద్దకు వచ్చారు. సిలిండర్ కావాలంటే తప్పని సరిగా ఇకెవైసి చేయించుకోవాలని చెప్పడంతో రోజూ వారు గ్యాస్ కేంద్రానికి తిరుగుతున్నారు.

పేదల అభివృద్ధికే ఆరు పథకాలు : 'చమర్తి'

మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ లేక పేద ప్రజలందరూ కూడా ఇబ్బందులు పడుతున్నారని రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండింటిని ముందుకు నడిపిస్తూ మేము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటూ, ప్రజలందరికీ సూపర్ సిక్స్ పథకాలతో నిరుపేద ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపుతామంటూ, నాశనమైన రాష్ట్రాన్ని తిరిగి పునర్నిర్మాణం చేసుకుందామంటూ తెలుగుదేశం పార్టీ పిలుస్తోంది, రా..కదలిరా అంటూ పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. పేదల అభివృద్ధి కొరకే చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజాదరణ కోల్పోతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వేసిన ఎత్తుగడే సిద్ధం బహిరంగ సభలు అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సిద్ధం బహిరంగ సభలలో అసత్యాలు మాట్లాడుతున్నారని తెలిపారు. పదేపదే బటన్ నొక్కుతున్నానని చెప్తున్న జగన్, ఆ బటన్ నొక్కుడు కారణంగానే 7 సార్లు కరెంటు ఛార్జీలు, 5 సార్లు ఆర్టీసీ ఛార్జీలతో పాటు డీజిల్, పెట్రోల్, నిత్యావసర ధరలు ఎందుకు పెరిగాయని పేర్కొన్నారు. ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారన్నారు. ఎవరి పాలన స్వర్ణయుగమో, ఎవరి పాలన విధ్వంసకరమైన పాలనో ప్రజలే తేల్చుతారని పేర్కొన్నారు. ఈ ఒక్క ఛాన్సే జగన్‌కు రాజకీయంగా చివరి చాన్స్ అని తెలిపారు. రూ.వందల కోట్లు ఖర్చు చేస్తూ అధికార దుర్వినియోగంతోనే సిద్ధం సభలు పెడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, వీరబల్లి మండల పార్టీ అధ్యక్షులు భానుగోపాల్ రాజు, సిద్ధవటం మాజీ జడ్‌పిటిసి చలమయ్య యాదవ్, సీనియర్ నాయకులు, ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ నాయుడు, శవనవారిపల్లి సర్పంచ్ కోటయ్య నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి నేతి రమేష్,బీసీ నాయకులు గాలి సుబ్బయ్య, సుధాకర్,దుర్గం ఆంజనేయులు, యువ నాయకుడు పరుశురాం నాయుడు, రామకృష్ణంరాజు, హస్తివారిపల్లె రామ్మోహన్ పాల్గొన్నారు.

గౌస్‌బాషాను సన్మానిస్తున్న పాఠశాల చైర్మన్ కరీం

జడ్‌పి ఉన్నత పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు రాజంపేట మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ గౌస్ బాషా సోమవారం మైక్‌సెట్‌ను వితరణ చేశారు. తాను చదువుకున్న పాఠశాలకు ఉన్న మైక్ చెడిపోయి ప్రార్థన సమయంలో ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకుని కొత్త మైక్ సెట్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మికి అందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఎస్ఎండి కరీం గౌస్ బాషాను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ గౌస్‌బాషా మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని కొనియాడారు. నాను-నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలకు అన్ని వసతులు ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. పేద పిల్లలకు ఆంగ్ల మాధ్యమం విద్యను అందించడం గొప్ప కార్యక్రమమని, విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు అందిస్తున్నారని, విద్యార్థులకు నాణ్యత, రుచి కలిగిన భోజనాన్ని ఉచితంగా అందించడం జరుగుతా ఉందని విద్యార్థులు ఈ సౌకర్యాలను ఉపయోగించుకొని శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం జయలక్ష్మి, చైర్మన్ ఎస్ఎండి కరీం, ఉపాధ్యాయులు అమల, ఆదిలక్ష్మి, స్థానిక ముస్లిం మైనార్టీ నాయకులు ముజఫర్ అహ్మద్, ఎస్.జి.ఈనాయ తుల్లా, మోసిన్ ఖాన్ పాల్గొన్నారు.

పవన్ కల్యాణ్‌పై కేసు అక్రమం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

గుంటూరులో పవన్‌కల్యాణ్‌పై బనాయించిన అక్రమ కేసు అన్యాయమని రాజంపేట జనసేన పార్టీ ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని తెలిపారన్నారు. వారిలో 14 వేల మంది తిరిగి వస్తే మిగిలిన 16 వేల మంది ఆచూకీ లభ్యం కాలేదని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటించిన అంశాన్నే పవన్ కల్యాణ్ ప్రకటించారని పేర్కొన్నారు. ఆయన పైన కేసు బనాయించడం వైసిపి దుర్మార్గానికి, ప్రశ్నించిన వారిపై అణచివేత చర్యలకు నిదర్శనమని తెలిపారు.

పోలీసులపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పోలీసులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై తమ జులుం ప్రదర్శించి అవమానపరచారని బాధితులు మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితులు అందించిన వివరాల మేరకు రాజంపేట పట్టణానికి చెందిన రాజా, జస్వంత్ బిటెక్ అనంతరం హైదరాబాద్, బెంగళూరులలో ఉద్యోగాలు చేసుకుంటూ స్థిరపడ్డారు. రాజా సతీమణి పుట్టినరోజు కావడంతో బుధవారం రాజంపేటలోని కడప, చెన్నై రహదారిలో గల రాజా స్వగృహం వద్ద ఉండగా మహేష్ అనే కానిస్టేబుల్ వారిపై అనుచితంగా ప్రవర్తించి దుర్భాషలాడి బూటు కాలుతో తన్నడంతో పట్టణ సిఐ మద్దెయ్య ఆచారి విచారణ కూడా లేకుండా కానిస్టేబుల్‌కు వత్తాసు పలుకుతూ ఏకపక్షంగా ఆ యువకులపై కేసు నమోదు చేయడంతో ఆ యువకులు మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించినట్లు తెలిపారు. గతంలోనూ ఇలాంటి అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న కానిస్టేబుల్ మహేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు మానవ హక్కుల కమిషన్‌ను కోరారు.

బి.కొత్తకోట : ఛత్రపతి శివాజీకి నివాళులర్పిస్తున్న వాకర్స్

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సాంబశివయ్య, దేసు రాజ శేఖర్, ప్రభాకర్, మండి శ్రీనివాసులు, సత్యనారాయణ పాల్గొన్నారు. **పీలేరు:** ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందువుల ఆరాధ్య దైవమని శివ గణేష్ గ్రూప్స్ అధినేత సురేంద్ర రావు తెలిపారు. నాలుగు రోడ్ల కూడలిలో చక్రవర్తి శివాజీ 194వ జయంతి వేడుకను కేక్ కట్ చేసి ఘనంగా చేశారు. కార్యక్రమంలో రాజ్‌పుత్ సామాజిక వర్గానికి చెందిన అనేకమంది పాల్గొన్నారు.

ఎస్‌టియు కార్యదర్శిగా రాజారెడ్డి

ప్రజాశక్తి-ములకలచెరువు

ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని ఎంపిపి పాఠశాల శివరాంపల్లిలో పనిచేస్తున్న టీచర్ రాజారెడ్డి ఎంపికయ్యారు. ఇటీవల బీమవరంలో ఎస్టీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఎస్‌టియు నాయ కులు రాజారెడ్డిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావలసిన రాయితీలను హక్కులను వచ్చే విధంగా పోరాటం చేస్తానని తెలిపారు. రాజారెడ్డి ఎంపిక పట్ల ఎస్‌టియు ముల కలచెరువు మండల నాయకులు అమర్నాథ్‌రెడ్డి, శ్రీరాములు, శ్రీనివాసులు, నౌషాద్,రామకృష్ణ, కృష్ణారెడ్డి, నాగరాజు, శ్రీనివాసులరెడ్డి, సుబ్బరాయప్ప, ఉమా శంకర్, రెడ్డి రామానుజులు, గోపీనాథ్, గంగాద్రి, మంజులమ్మ, రాజారెడ్డి, ఉమ్మడి రమణ, కట్ట రమణప్ప, ప్రభాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, పూల సుధాకర్, రఘునాథ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

- ఫిబ్రవరి పూర్తవుతున్నా పూతరాని వైనం
- ఆందోళనలో రైతులు
- ఆశించిన దిగుబడి అనుమానమే

కనిపించని మామిడి పూత

ప్రజాశక్తి-వీరబల్లి

వీరబల్లి మామిడికి దేశ విదేశాల్లో విపరీతమైన పేరు ఉంది. ఈ ఏడాది ప్రతికూల వాతావరణం దృష్ట్యా మామిడి తోటల్లో పూత కనిపించడం లేదు. మామిడి చెట్లకు పూత కనిపించలేదని మామిడి రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మామిడి పంట మండలంలో 5650 ఎకరాల్లో సాగులో ఉంది. సాధారణంగా డిసెంబర్‌లో మామిడి పూత వస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరి పూర్తి అవుతున్నా 20 శాతం పూత కూడా కనిపించడం లేదు. అక్కడక్కడ మామిడి పూత కనిపిస్తున్న తేనె మంచు పురుగు, తామర పురుగు, ఆకు జల్లెడ పురుగు, నల్ల బంక తెగులు, బూడిద తెగులు, సోకినట్లు పలువురు రైతులు చెప్తున్నారు. ఇదే వాతావరణం కొనసాగితే ఈ సంవత్సరం మామిడి దిగుబడులు గణనీయంగా తగ్గిపోతాయని రైతులు, వ్యాపారులు, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న పూత రాలిపోకుండా ముందస్తుగా మందులను పిచికారి చేసిన ఉన్న పూత రాలిపోయి పెద్దగా ఫలితం ఉండడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. మామిడిపై కాపాడుకున్న కొద్దిపాటి పూతకు నల్ల బంక రోగం ఎక్కువగా కనిపిస్తుంది అని రైతులు తెలుపుతున్నారు. వరి పంటకు, వేరుశనగ పంటకు, ఇన్పుట్ సబ్సిడీ ఇస్తున్నట్లు, మామిడి పంటకు కూడా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

ఎకరాకు రూ.40 వేలు ఖర్చు

మామిడి సాగుకు రైతులు ఎకరాకు రూ.30 వేలు నుంచి రూ.40 వేలు పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. ధరలు, కూలీలు పెరగడంతో ఖర్చు ఏటేటా పెరిగిపోతుంది. పూత రాకపోవడంతో ఇప్పటికే పలుమార్లు రసాయనక ఎరువులు మందులు వాడిన ఫలితం లేదని రైతులు వాపోతున్నారు.



మామిడి చెట్లకు కనిపించని పూత

కనిపించని వ్యాపారస్తులు

ఏటా మామిడి తోటలో కొనుగోలు చేసేందుకు వ్యాపారులు సంక్రాంతి పండగ తర్వాత రైతుల వద్దకు వచ్చేవారు. మామూలుగా పూత దశలోనే మామిడి తోటలను కొనుగోలు చేస్తారు. ఈ ఏడాది పూత పట్టని కారణంగా వ్యాపారులు మామిడి తోటల కొనుగోలుకు ఆసక్తి చూపించడం లేదు. రెండు మూడేళ్లు ఒప్పందం కొనుగోలు చేసిన వ్యాపారులు సైతం, రైతుల దగ్గరకు వెళ్లి అడ్వాన్స్ పోతే పోనీ తోటలు వద్దంటున్నారు.

మామిడి పూత జాడే లేదు

నాకు పది ఎకరాల పైన మామిడి తోట ఉంది. ఏటా ఈపాటికి పూతతో పాటు చిన్నచిన్న పిందెలు ఉండేవి, ఈ ఏడాది ఇప్పటివరకు 20 శాతం కూడా పూత రాలేదు. ఉన్న అరకొర పూత నల్ల బంక తెగులుతో రాలిపోతుంది. దిగుబడి వస్తుందో రాదు తెలియని పరిస్థితి.

- సురేంద్ర రెడ్డి రైతు పోతొలపల్లి వీరబల్లి.

రైతులు సస్యరక్షణ పాటించాలి

ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో మామిడి పూత రాలేదు. డిసెంబర్ నుంచి రాత్రి, పగలు, ఉష్ణోగ్రతలు వేరియేషన్స్, వాతావరణం ప్రభావం వలన రావడానికి ఆలస్యమవుతుంది. తేనె మంచు పురుగును కంట్రోల్ చేసుకోవడానికి రైతు భరోసా కేంద్రాల్లో అవగాహన సదస్సు పెడుతున్నాము. మామిడిలో పూత రాని తోటలలో పూ మొగ్గలు ఉత్తేజపరిచి పూత రావడానికి, ఆడపూల శాతం పెరగడానికి పొటాషియం నైట్రేట్(మల్టీ కె)13.0.45 ను 10 గ్రాములు, పార్ములా 4 లేదా ఆర్కా మ్యాంగో స్పెషల్ 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చెయ్యాలని తెలిపారు.

- సురేష్‌బాబు, ఉద్యానశాఖ అధికారి.

రాయచోటి అసెంబ్లీకి పోటీచేస్తా : ఆర్ఆర్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

ఊపిరి ఉన్నంతవరకు నా జీవితం ప్రజాసేవకే అంకితమని, వచ్చే ఎన్నికల్లో రాయచోటి అసెంబ్లీకి పోటీ చేస్తానని మాజీ ఎమ్మెల్యే రెడ్డప్పగారి రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన స్వగృహంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1963 సంవత్సరంలో మా పెద్దనాన్న సూర్యనారాయణరెడ్డి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొని మా కుటుంబాన్ని ప్రజలకు దగ్గర చేశారని తెలిపారు. తర్వాత జిల్లా పరిషత్ చైర్మన్‌గాను సమితి ప్రెసిడెంట్‌గా ఆయన పదవులు నిర్వహించి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలందించారని పేర్కొన్నారు. మా తండ్రి ఇంజినీరుగా ఉద్యోగానికి రాజీనామా చేసి ఈ ప్రాంతాన్ని చూసి అభివృద్ధి చేయాలని లక్ష్యంతో రాజకీయాల్లోకొచ్చి ఎమ్మెల్యేగాను మంత్రిగాను ఆయన సేవలందించారని తెలిపారు. మా తండ్రిని ఈ ప్రాంత ప్రజలు ఆదరించారన్నారు. ఈ ప్రాంతంలో ఫ్యాక్షన్ గొడవలు లేవని, అవినీతి అక్రమాలు ప్రజల్లో ఉండవని తెలిపారు. 1999లో నేను టిడిపి తరపున ఎమ్మెల్యేగా గెలుపొంది అభివృద్ధి కార్యక్రమాలు చేశానని చెప్పారు. 2009, 2014, 2019 ఎన్నికల్లో ఓటమిపాలైనప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలే దేవుళ్ళుగా సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఈ ప్రాంతాన్ని రూ.మూడు వేల కోట్లతో అభివృద్ధి చేశామని అంటున్నారని, ఎక్కడ చూసినా అభివృద్ధి అనేది కనిపించడం లేదని పేర్కొన్నారు. కనీసం రూ.వంద కోట్ల అభివృద్ధి జరగలేదని శ్రీకాంత్‌రెడ్డి అభివృద్ధి అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ ప్రభుత్వంలో ప్రజల హక్కులు హరించబడ్డాయని స్వేచ్ఛగా తిరిగే పరిస్థితి లేదన్నారు రాబోయే 2024 ఎలక్షన్లో ప్రజలు నన్ను ఆశీర్వదించాలని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసిలు మోహన్‌రెడ్డి, నర్సారెడ్డి, మాజీ ఎంపిపి ఉమాపతిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి, నాగేంద్రరెడ్డి, శంకారపు జయరాం, సర్పంచ్‌లు లక్ష్మీనారాయణ, కేశవయ్య, చంద్రమ్మ, ఎంపిటిసిలు రవణమ్మ, గంగయ్య, శ్రీరాములు, మాజీ సర్పంచ్‌లు మాజీ ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి పాలనకు చరమగీతం పాడుదాం : టిడిపి

ప్రజాశక్తి-పీలేరు

రాష్ట్రంలో కరుడుగట్టిన భూస్వామ్య, బూర్జువా మనస్తత్వాలున్న వారందరూ సంఘటితంగా ఉన్న పార్టీ వైసిపి అని పీలేరు మండల తెలుగు దేశం పార్టీ మీడియా కో-ఆర్డినేటర్ పోలిశెట్టి సురేంద్ర తెలిపారు. సోమవారం పీలేరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలపైనే కాకుండా ప్రజల మద్దతుతో గెలిచిన ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఎమ్మెల్యేలపై సైతం పెత్తనం చెలాయిస్తూ, వారి నియోజకవర్గాల్లోనూ వారి మాటకు విలువ లేకుండా చేస్తున్న నాయకులున్న పార్టీ వైసిపినని పేర్కొన్నారు. అటువంటి పార్టీ నాయకులు తమది పేదల పక్షమని, తెలుగుదేశం పార్టీ పెత్తందారుల పక్షమని చెప్పడం అతిశయోక్తిగా ఉందని చెప్పారు. వీరి తీరు చూస్తుంటే "దయ్యాలు వేదాలు వల్లించిన" చందంగా ఉందన్నారు. 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి లక్షలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారిని నాయకులుగా తయారు చేసిన ఘనత తమ పార్టీదన్నారు. రాజకీయంగా వైకాపాలో పుట్టి, పెరిగి, వైకాపాలోనే నాయకులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నాయకులను ఒకరినైనా చూపించాలని ఆయన సవాల్ విసిరారు. కష్టకాలం వచ్చినప్పుడు జంతువులు కూడా తమ పిల్లల్ని కాపాడుకుంటాయని, కానీ ప్రస్తుత ఎన్నికలలో తనకు నష్టం వస్తుందన్న భయంతో జగన్మోహన్ రెడ్డి చాలామంది ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులను నట్టేట ముంచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రజలందరూ వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని, ఎన్నికల తర్వాత ఫ్యాను రెక్కలు తెగి విలవిల లాడడం ఖాయమని జోష్యం చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అనంతంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి చక్రధర్ రాజు ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తరగతుల్లో పొందిన నైపుణ్యాలను తరగతి గదిలో విద్యార్థులకు ప్రదర్శించాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. విద్యార్థులు దారాళంగా రాయడం చదవడం ఐదవ తరగతి పూర్తయ్యే లోపు నాలుగు ప్రధాన ప్రక్రియలపై నైపుణ్యం సాధించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అంతర్జాల శిక్షణ తరగతులను పూర్తి చేయాలని ఆదేశించారు. రాబోవు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించాలని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి చక్రధర రాజు, అనంతంపల్లి ప్రధానోపాధ్యాయులు జయలక్ష్మమ్మ, రఘురాం ప్రసాద్, కృష్ణమూర్తి, నరేంద్రనాథ్ మండలంలోని ఉపాధ్యాయులు సిఆర్‌పిలు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌లకు 'మాండవ్య' అనువైంది కాదు

ప్రజాశక్తి - రాయచోటి

వీరబల్లి మండల కేంద్రంలోని మాండవ్య నది సరిహద్దుల్లో ఇసుక రీచ్‌లు పెట్టడానికి అనువైన ప్రాంతం కాదని సోమవారం స్పందనలో కలెక్టర్ అభిషిక్త్ కిషోర్‌కు విన్నవించుకున్నామని విఆర్‌డిఎస్ సురేంద్రారెడ్డి, జయరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులుగా వీరబల్లి మండల సరిహద్దుల్లో ఇసుక రీచ్‌ల ఏర్పాటుకోసం ప్రతిమా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వారు సర్వేలు చేపడుతున్నారని, ఈ ప్రాంతాల్లో రీచ్‌లో పెట్టడం వల్ల భూగర్భజలాలు అడుగింటిపోయి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన వీరబల్లి మామిడి రైతన్నల పంటలు ఎండిపోయే అవకాశాలు ఉన్నాయన్నారు. నది ప్రవాహక రహదారులన్నీ చాలా ఇరుకైనవని విద్యార్థులకు, వాహన చోదకులకు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదన్నారు. గతంలో జెపి గ్రూప్ వారు కూడ ఈ ప్రాంతంలో రీచ్‌లకు అనువైన ప్రాంతం కాదని అప్పట్లో విరమించుకున్నారని తెలిపారు.

చెక్ పోస్టులో సిఐ తనిఖీ

ప్రజాశక్తి - రామసముద్రం

మదనపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సద్గురు సోమవారం రామసముద్రం పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా ఎ.కొత్తూరు చెక్ పోస్ట్‌లో వాహనాలు తనిఖీ చేశారు. చెక్‌పోస్టుల్లో భద్రత సిబ్బంది పనితీరును పరిశీలించడం జరిగింది. వాహనాలకు అపరాధ రుసుం వేశారు. అనంతరం పోలింగ్ బూత్‌లు తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ చంద్ర శేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి- పుల్లంపేట

మండల కేంద్రంలోని పుల్లంపేట నందు ఇంటి యజమానులు ఇంటి పన్నులను సకాలంలో చెల్లించాలని పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య సోమవారం గ్రామస్తులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పెంచలేని మాట్లాడుతూ పంచాయతీ పనులు సకాలంలో చెల్లించినప్పుడే పంచాయతీ అభివృద్ధి చెందుతుందని తెలపారు. పన్నులు సకాలంలో చెల్లించి పంచాయతీ అధికా రులకు గ్రామస్తులు సహకరిం చాలని కళా సహకరిం చినప్పుడే పంచాయతీ అభివృద్ధి చెందు తుందని తెలిపారు. పంచాయతీలో విద్యుత్ దీపాలు మరియు నీటి సమస్య తలెత్తితే తమ ద ృష్టికి తీసుకుని వస్తే తాము ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని గ్రామస్తులకు పంచాయతీ కార్యదర్శి తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి శ్రీదేవి రవికుమార్

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : ఎంపిపి

ప్రజాశక్తి-కలకడ

విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ అన్నారు. సోమవారం మండలంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన 10వ తరగతి, ఇంటర్మీడియట్ వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యాభివృద్ధి చెందాలని తెలియజేశారు. విద్యార్థులు క్రమశిక్షణ మెలిగి గురువుల పట్ల గౌరవం ప్రదర్శించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను విద్యార్థినులకు దేవుడు ఇచ్చిన వరమలాంటిదిని వీటిని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని చైల్డ్ గర్ల్ డెవలప్మెంట్ అధికారి రాధ కొనియాడారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు ప్రతిష్ట తేవాలని ఎంఇఒ మునీంద్ర నాయక్ పేర్కొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనిత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సమస్యలు వివరిస్తున్న రైతులు

రైతుల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-పుల్లంపేట

స్పందన కార్యాక్రమానికి మండలంలోని వివిధ పంచాయతీల నుంచి వచ్చిన రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్‌రెడ్డి స్థానిక తహశీల్దార్ శేషగిరిరావును కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ స్పందనలో అర్జీలు సమర్పించిన రైతుల సమస్యలను పరిష్కరించి రైతుల భూముల ఆన్‌లైన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. మండలంలో రైతులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరించాలని తహశీల్దారును కోరారు. స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రైతు సమస్యలపై వెంటనే పరిష్కరిస్తామన్నారు. స్పందనలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసిలు దుర్గాప్రసాద్, గిరినాయుడు, నరసింహులు, రాళ్లచెరువుపల్లి సర్పంచ్ పాపిరెడ్డి, ఎల్లాయిపల్లె సర్పంచ్ జరుగు నారాయణరెడ్డి, మండల కో-ఆప్షన్ నెంబర్ మౌలానా, ఆర్ఐ రామమోహన్, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి రహిత పంచాయతీగా గూడరేవుపల్లి : డాక్టర్

ప్రజాశక్తి-పీలేరు

క్షయ వ్యాధి సాధారణ వ్యాధే అయినా నిర్లక్ష్యం వహిస్తే అది ప్రాణాంతకమని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, టిబి రహిత పంచాయతీల నిజ నిర్ధారణ కమిటీ ప్రత్యేక పరిశీలకులు డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం డాక్టర్ గూడరేవుపల్లెలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ పీలేరు యూనిట్ పరిధిలో కెవి పల్లి, కలకడ, పీలేరు మండలాల్లోని ఏడు గ్రామ పంచాయతీలు క్షయ వ్యాధి రహిత గ్రామ పంచాయతీలుగా నిర్ధారించడం జరిగిందని పేర్కొన్నారు. క్షయ అనుమానిత రోగిని సకాలంలో గుర్తించడం, రోగ నిర్ధారణ, డాట్స్ ద్వారా క్షయ రోగికి ప్రతిరోజూ క్రమం తప్పక మందులు ఇవ్వడం, పోషకాహారం సకాలంలో అందేటట్లు చూడడం చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకం రూ.3000లు అందించడం, మొదలగు ప్రత్యేక నిబంధనలకు లోబడి, టిబి వ్యాధి రహిత గ్రామ పంచాయతిగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధిని బాధితులు నిర్లక్ష్యం చేయకుండా సంబంధింత సిబ్బంది ప్రతి రోజూ పర్యవేక్షిస్తుండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధితో నివారణ పొందిన వ్యక్తిని అభినందించారు. ఉపకేంద్రంలో సంభదిత రికార్డ్స్, రిపోర్ట్స్‌ను డాక్టర్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో మండల క్షయ నివారణాధికారి డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, హెచ్ఈ కొండయ్య, పీలేరు టిబి యూనిట్ పర్యవేక్షణా అధికారులు మోహన్, పవన్, శ్రీనివాసులు ఏఎన్ఎం ఫామున్నిసా, సిహెచ్ఓ లావణ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్

మహారాజశ్రీ నందలూరు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఏ. నెంబర్: 491/2023
ఓ.ఎస్. నెంబర్: 83/2023

పోలి మల్లేశ్వరి భర్త లేట్ సుబ్రహ్మణ్యం రెడ్డి, డో.నెం: 3/1048-1, శివశంకర్ స్కూల్ కు వెనుక భాగమున, గాణవారిపల్లె కాలనీ, తాడిపత్రి పోస్ట్ & మండలం, అనంతపూర్ జిల్లా. ...పిటిషనర్

వర్సెస్

పోలి సౌభాగ్యమ్మ భర్త లేట్ సుబ్బారెడ్డి, డో.నెం: 1/24-A, గారాలమడుగు గ్రామం & పోస్ట్, పుల్లంపేట మండలం, అన్నమయ్య జిల్లా. ...రెస్పాండెంట్

1వ రెస్పాండెంట్‌కు నోటీసు

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా, తెలిపిన పిటిషనర్ మిమ్ములను పై తెలిపిన పిటిషన్ నందు 1వ రెస్పాండెంట్‌గా చేర్చి ఇంజక్షన్ ఆర్డర్ కోరుతూ పిటిషన్ దాఖలు చేసివున్నారు. సదరు పిటిషన్ పై కోర్టులో 07.03.2024న వాయిదా వున్నది. కావున మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా కానీ, పై కోర్టులో 07.03.2024న ఉదయం 10.30 గంటలకు హాజరై జవాబు దాఖలు చేసుకోవలెను.అట్లు లేని యెడల, మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

//బై ఆర్డర్ అఫ్ ది కోర్ట్//
ఎస్. కృష్ణ కుమార్,
ఎస్. గిరీష్ కుమార్
న్యాయవాదులు, రాజంపేట, 9440235549.

మహారాజశ్రీ రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. No. 45/2019
In
O.S.No: 19/2017

కొండగారి వరమ్మ,భర్త తిరుపాలు, పోలి గ్రామం, రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా. ... పిటిషనర్/DHR

వర్సెస్

1.కొండ్రాజు చెంగయ్య తండ్రి జగన్నాథ్ చనిపోయినందున వారి వారసులు,
2. కొండ్రాజు అనిల్ తండ్రి లేట్ కొండ్రాజు చెంగయ్య
3. కొండ్రాజు కుమార్ తండ్రి లేట్ కొండ్రాజు చెంగయ్య, పోలి గ్రామం, రాజంపేట మండలం, అన్నమయ్య జిల్లా.
...2,3 రెస్పాండెంట్లు/JDR

పై పిటిషనర్ /DHr, Jdr అయిన కొండ్రాజు చెంగయ్య పైన బాకీ వసూలు నిమిత్తమై E.P.దాఖలు చేసియుంటున్నారు. పై E.P. పెండింగ్ ఉన్న సమయంలో కొండ్రాజు చెంగయ్య గారు చనిపోయినందున మిమ్ముల్ని చెంగయ్య వారసులుగా పై పిటిషన్ లో 2,3 Jdrsగా చేర్చమని కోరి గౌరవ రాజశ్రీ వారి కోర్ట్‌లో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు విషయమై మీకు ఏమైనా ఆక్షేపణలు యున్న ఎడల పై కనిన కోర్టులో 27.02.2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై మనవి చేసుకోవలెను. లేనంతట మీ పరోక్షమున తీర్మానించబడునని తెలపడమైనది.

//బై ఆర్డర్ అఫ్ ది కోర్టు//
పి.వల్లభ రావు
పిటిషనర్/DHR తరపున అడ్వకేట్, రాజంపేట.

మహారాజశ్రీ నందలూరు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.ఎస్. నెంబర్: 83/2023

పోలీ మల్లేశ్వరి భర్త లేట్ సుబ్రహ్మణ్యంరెడ్డి, డో.నెం : 3/1048-1, శివశంకర్ స్కూల్ కు వెనుక భాగమున, గాణవారిపల్లె కాలనీ, తాడిపత్రి పోస్ట్ & మండలం, అనంతపూర్ జిల్లా. ...వాది

వర్సెస్

పోలి సౌభాగ్యమ్మ భర్త లేట్ సుబ్బారెడ్డి, ఇంటి నెంబర్: 1/24-A, గారాలమడుగు గ్రామం & పోస్ట్, పుల్లంపేట మండలం, అన్నమయ్య జిల్లా. ...1వ ప్రతివాది

1వ ప్రతివాదికి నోటీసు

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా, పై తెలిపిన వాది, మిమ్ములను పై తెలిపిన దావా నందు 1వ ప్రతివాదిగా చేర్చివున్నారు. సదరు దావా పై కోర్టులో 07.03.2024న వాయిదా వున్నది. కావున మీరు స్వయంగా కానీ లేదా న్యాయవాది ద్వారా కానీ, పై కోర్టులో 07.03.2024న ఉదయం 10.30 గంటలకు హాజరై జవాబు దాఖలు చేసుకోవలెను. అట్లు లేని యెడల, మీ పరోక్షమందు కేసు తీర్మానించ బడును.

// ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్//
ఎస్. కృష్ణ కుమార్,
ఎస్. గిరీష్ కుమార్
న్యాయవాదులు, రాజంపేట,
9440235549

మహారాజశ్రీ రాజంపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
I.A.No:226/2022 in OS 142/2018

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, బోయనపల్లి, రెప్రెజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్. ...పిటిషనర్/వాది

వర్సెస్

కాకలూరి గంగిరెడ్డి డైడ్ హిజ్ ఎల్ ఆర్స్ 4&5
4. కాకలూరి శివశంకర్ రెడ్డి తండ్రి లేట్ గంగిరెడ్డి
5.కాకలూరి వేణుగోపాల్ రెడ్డి తండ్రి లేట్ గంగిరెడ్డి
4&5 రెస్పాండెంట్ల నివాసం తాళ్లపాక గ్రామం&పోస్టు రాజంపేట మండలం.

నోటీసు

పిటీషనరు/వాది దావాలో ఒకటవ ప్రతివాది చనిపోగా 4 & 5 రెస్పాండెంట్లను వారసులుగా చేర్చమని పై పిటిషన్ దాఖలు చేసి యుంటున్నారు. సదరు పై పిటీషన్‌లో 4&5 రెస్పాండెంట్లకు నోటీసులు పంపినను తీసుకోలేదు. కావున 4&5 రెస్పాండెంట్లు 21.02.2024 వ తేదీన ఉదయం 10 గంటలకు పై కోర్టులో హాజరై మనవి చేసుకోనంతట పరోక్షమున తీర్మానించబడును.

//బై ఆర్డర్ అఫ్ ది కోర్టు//
ఏ.వి సుబ్రమణ్యం
అడ్వకేట్,
నందలూరు.